18వ సంవత్సరం
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,26 నవంబర్ 2024
8 పేజీలు

# ఎన్నారై వితరణతో ఇరువురికి కృత్రిమ కాళ్ళు



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఇంగ్లాండ్లో నివాస ముంటున్న ఎన్నారై శివరాత్రి వీరాంజనేయులు కుమారుడు యస్వంత్ జన్మదినోత్సవం సందర్భముగా మండలంలోని తోటపల్లి గ్రామలో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన కలవకొల్లు భిక్షాలరావు, ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన వంకదారు ఉమామహేశ్వర రావుకు హీల్ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ విజయ్ నున్న అందచేశారు. ఈసందర్భముగావిజయ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 610 కృత్రిమ కాళ్ళు అందచేశామని,హైటెక్ కృత్రిమ కాళ్ళు మరింత సౌకర్యవం తముగాను,దీర్ఘ కాల మన్నిక కలిగి ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమములో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్,సి.ఈ.ఓ.కూరపాటి అజయ్‌కుమార్, విశ్రాంత అటవీ శాఖ అధికారి రాజేంద్ర,కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేసు తయారీదారుల

# కృషి ఫలితంగా జిఐ సర్టిఫికెట్

**- ఢిల్లీలో జౌళి శాఖ నుండి ప్రశంసా పత్రం అందుకున్న ప.గో.జిల్లా కలెక్టర్**



**న్యూఢిల్లీ/భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా లేసు తయారీదారుల కృషి ఫలితంగా సోమవారం జిఐ సర్టిఫికెట్‌ను పొందడం జరిగింది. వారికి నా ప్రత్యేక అభినందనలు అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.కేంద్ర ప్రభుత్వ జౌళి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సోమవారం న్యూఢిల్లీలోని హెూటల్ ఒబెరాయ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొని 'నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్'కు కేంద్ర జౌళిశాఖమంత్రి గిరిరాజ్ సింగ్ (జిఐ)సర్టిఫికేట్‌ను అందుకున్నారు.
దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 8జౌళి చేతి ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లేసుకు భౌగోళిక సూచిక (జి1)గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులతో వేలాది మంది నేత కార్మికులు, కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వగలుగుతా మన్నారు. ప్రత్యేక ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ లింకేజి, బ్రాండింగ్ ప్రమోషన్ లక్ష్యంగా నేడు ఢిల్లీలో వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. భారతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో చేతితో నేసిన,చేతితో తయారు చేసిన వస్త్రాలు దేశంలో భౌగోళిక సూచిక నమోదిత ఉత్పత్తులపట్టికలో అగ్రగామిగా ఉన్నాయని తెలిపారు. ఈవర్క్‌షాప్ నందు ప్రదర్శించిన దేశంలో జిఐ ట్యాగ్ చేయబడిన హ్యాండ్లూమ్స్, హస్తకళా ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు.అంతర్జాతీయ గుర్తింపుతో పాటు, రాష్ట్రంలో జిఐ గుర్తింపు పొందిన ఉత్పత్తుల్లో ఒకటిగా నిలవడానికి కారణమైన తయారీ దారుల కృషి ఫలితంగా

- తరువాయి 2లో..

## అంతర్జాతీయ నేర గాడిగా

# జగన్‌కు అపఖ్యాతి

**- 13 మందికి సీఎం సహాయనిధి రూ.10.65 లక్షలు మంజూరు**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆంధ్ర నుండి అమెరికాకు అవినీతిని విస్తరించినజగన్ అంతర్జాతీయ నేరగాడిగా అపఖ్యాతి పొందాడని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లులోని ఆయన కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధిగా 13మంది పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య ఖర్చులు నిమిత్తం మంజూరైన రూ.10.65 లక్షల సొమ్ము చెక్కులను కూటమి నాయకుల చేతుల మీదగా అందజేశారు. ఈసందర్భంగా మంత్రి రామానాయుడుని లబ్ధి పొందినవారు కలిసి కృతజ్ఞత లు వ్యక్తంచేశారు. మంత్రి రామానాయుడు మాట్లాడు తూ గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చులు రద్దు చేసిన జగన్ కు పేద మధ్యతరగతి వర్గాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద మధ్యతరగతి వర్గాలను ఆదుకోవాలని ఉద్దేశం తోనే అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళు న్నారన్నారు. ముఖ్యంగా వైద్య సహాయంగా ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఆదుకుంటున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నియోజవర్గ టిడిపి పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి, జనసేన జిల్లా నాయకులు

- తరువాయి 2లో..



# రూ.7 లక్షల విలువైన మోటారు సైకిళ్ళు, ఆటో దొంగతనం చేసిన ఇద్దరి అరెస్టు

**– సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రవి వర్మ వెల్లడి**

**పాలకోడేరు, మేజర్‌న్యూస్:** విస్సాకోడేరు గ్రామంలో రెండు మోటార్ సైకిళ్లు , మోగల్లు గ్రామములో ఒక మోటార్ సైకిల్, భీమవరం రూరల్ మండలం దేగాపురం గ్రామంలో ఒక బజాజ్ ఆటోను దొంగిలించి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నందు పల్సర్ మోటార్ సైకిల్ ను దొంగలించబడిన మోటార్ సైకిళ్లను, ఆటోను దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. సుమారు 7 లక్షల19 వేల రూపాయల విలువ గల సొత్తును రికవరీ చేయటం జరిగినట్లు,భీమవరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస రావు, పాలకోడేరు సబ్ ఇన్స్పెక్టర్ మంతెన రవి వర్మ వివరించారు. వారికి రాబడిన సమాచారముపై సిబ్బందితో మోగల్లు గ్రామ సీవారు ఒఎన్ జీసీ ప్లాంట్ వద్ద చెట్ల పొదలలో

- తరువాయి 2లో..

# పక్కాగా కొత్త ఓటర్ల నమోదు

**- జాబితా సవరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి**

**- పశుసంవర్ధక శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా అబ్జర్వర్ ఎం.ఎం.నాయక్**






**ఏలూరు,మేజర్‌న్యూస్:**దోషరహిత ఓటరు జాబితాను రూపొందించడంపై సంబంధిత అధికారులు ధ్యాసపెట్టాలని పశుసంవర్ధక శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా అబ్జర్వర్ ఎం.ఎం.నాయక్ చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వితో కలిసి 2005 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై విఆర్ఓలు,ఎఇఆర్ఓలతో ఆయన సమీక్షించారు.తొలుత ఓటర్లజాబితా అబ్జర్వర్ ఎం.ఎం. నాయక్‌కు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ఓటర్లజాబితా ఎంతో కీలకమైనదని అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు పకడ్బందీగా ఓటర్ల జాబితా స్క్రూట్నీ చేయాలన్నారు. రానున్న

- తరువాయి 2లో..

# నేడు ఏలూరులో రైతాంగం,కార్మికుల మహాధర్నా,ర్యాలీ




**ఏలూరు,మేజర్‌న్యూస్:** రైతాంగం,కార్మికుల డిమాండ్స్‌పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తూ ఈనెల 26వ తేదీ మంగళవారం ఏలూరు ఛలో కలెక్టరేట్ మహాధర్నా, ర్యాలీ కార్యక్రమాలు విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జిల్లా కార్యదర్శి ఎస్.కె భాషా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి, కార్మికులకు ఇచ్చిన హామీలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ,రుణమాఫీలు చేస్తూ కార్మిక రైతాంగ, వ్యతిరేక విధానాలు అవలంబించడం దుర్మార్గమని, ఈ తప్పుడు విధానాలు ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 500జిల్లాల కలెక్టరేట్ ముందు మహా ధర్నాలు జరుగుతున్నాయని చెప్పారు.అందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

---

## అన్న సమారాధనలో కూటమి నాయకులు



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం రాచర్లగ్రామ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద నిర్వహించిన కార్తీక మాసం అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నరసాపురం జిల్లా మీడియా కన్వీనర్ నరిశే సోమేశ్వరావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి,దాసరి అప్పన్న,ఏరుబండి సతీష్, ముప్పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 6అద్దె కార్లు తాకట్టు పెట్టిన ముద్దాయిలు అరెస్టు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అధికారులు తాకట్టు పెట్టి జల్సాగా తిరుగుతున్న ఇతర ముద్దాయిలను ఏలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం డిఎస్పి శ్రావణ్ కుమార్ విలేకరులకు ఈ విషయాలు తెలిపారు.ముంగర అభిషేక్, విద్యావికాస్‌వీధి, సత్రంపాడు, ఏలూరు. ప్రస్తుతం తంగెల్లముడి, స్వాతి టవర్స్ రోడ్,దాదా పలావ్ సెంటర్,యల్లపు భాను చందర్, ఫతేబాద వినాయక టెంపుల్ దగ్గర, ఏలూరు అని తెలిపారు.పైన తెలపబడిన ముద్దాయిలు చెడు వ్యసనాలకు ఆలవాటు పడి తమ అవసరాల డబ్బులు కొరకు వారికీ తెలిసిన వారి వద్ద 6 కార్లను అద్దెకు తీసుకుని వాటిని వడ్డీ వ్యాపారుల వద్ద తాకట్టు పెట్టడం గాని అమ్మడం గాని చేస్తూ వారి వద్ద డబ్బులు తీసుకొని జల్సాలు చేస్తూకార్లు ఇచ్చిన వారికీ కనబడకుండా తప్పించు కొని తిరుగుతూ ఉన్నారు. బోయన వెంకట ప్రసాద్ అను అతను ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఈ నెల 3వ తేదిన పిర్యాదు చేయగా అతని పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటమైనది. అదే విదముగా ముద్దాయిలపై ఏలూరు త్రీ టౌన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ముల్పురి హరీష్ పిర్యాదు చేయగా అతని పిర్యాదుపై మరొక కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటమైనది.

ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాలు ప్రకారం, ఏలూరు డీఎ స్పీశ్రావణ్ కుమార్, ఏలూరు 3 టౌన్ సీఐ పర్యవేక్షణలో ముద్దాయి లను ఏలూరు త్రి టౌన్ ఎస్సై కె..ప్రసాద్ అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు చెందిన 2 కార్లు, టు టౌన్ పోలీస్ స్టేషన్ కు చెందిన 2 కార్లు, ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ 2 కార్లు మొత్తం 6 స్వాధీనం చేసుకుని, ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగినది. అనంతరము కోర్ట్ లో హాజరు పరచడం జరుగుతుంది. అదే విధం గా ఎటువంటి ఒరిజినల్ రికార్డ్స్ లేకుండా కార్ల యజమానుల అనుమతి లేకుండా తాకట్టు పెట్టుకొన్న వ్యక్తుల పై కూడా కేసు నమోదు చేయటం జరిగినదని డిఎస్పి వెల్లడించారు.

## అయ్యప్ప ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### - మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలంతా అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. సోమవారం రామచంద్రపురంలోని శివాలయంలో మంత్రి సుభాష్ ప్రభుత్వ పిఏ పోలవరపు జయ మణికాంత్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారుల 41 రోజుల దీక్షపూర్తి చేసుకుని, గురుస్వామి చెంత ఆశీర్వాదాలుతో ఇరుముడి కట్టుకుని, సమర్పణకు శబరిమల వెళుతున్న అయ్యప్ప మాలదారులతో కలిసిమంత్రిసుభాష్‌పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాల ధారణలో ఎంతనియమ, నిబంధనలతో జీవిస్తారో.. ఇరుముడి సమర్పించిన అనంతరం కూడా అదే దైవభక్తి, నిబద్ధతతో జీవించాలని మంత్రి సుభాష్ కోరారు. అయ్యప్ప గొప్ప ధర్మశాస్త్ర అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ధర్మబద్ధంగా,హిందూధర్మ సాంప్రదాయాల పరిరక్షణకు కంకణ బద్ధులై జీవించాలని ఆకాంక్షించారు. రామచంద్రపురం శివాలయ ంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్‌తోపాటు, నియోజకవర్గం లోని పలువురు పెద్దలు పాల్గొని అయ్యప్ప మాలదారులకు ఆశీస్సులు అందజేశారు.

## రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు పుల్లేటికుర్రు విద్యార్థి కొప్పిశెట్టి మనోజ్ ఎంపిక

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కొప్పిశెట్టి మనోజ్ ఎంపికైనట్లు హెచ్ఎం కె.సూర్యకనకదుర్గ, పీడీ అందె సూర్యనారాయణలు తెలిపారు.స్థానిక జెడ్పీ హైస్కూల్లో సోమవారం పలువురు మనోజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఈనెల 23వ తేదీన కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో బీచ్ వాలీబాల్ పోటీలు జరిగాయి. బాలుర అండర్-14 విభాగం కొప్పిశెట్టి మనోజ్ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా డన్నారు. ఈ నెల 26, 27తేదీలలో బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నాడన్నారు. మనోజ్ కు సర్పంచ్ జల్లి బాలరాజు, ఎస్ఎంసీ చైర్మన్ ఎన్. రతన్నమాల, ఉప సర్పంచ్ వీరా రవి, ఎంపీటీసీలు పబ్బినీడి రాంబాబు, కుసుమ వెంకటేష్, వడలి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మెప్మా సంస్థ ఆధ్వర్యంలో స్వానిధి స్వాభిమాన్

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పురపాలక సంఘం పట్టణ పేదరిక నిర్మూల సంస్థ మెప్మా సీఎంఎం కె.వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో...మెప్మా కార్యాలయము నందు స్వానిధి స్వాభిమాన్ పట్వా డాపై పట్టణంలోని చిరు వ్యాపారస్తులు అవగాహన కార్యక్రమం నవంబర్ 18 నుండి డిసెంబర్ 2 వరకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా...ది. 25 నవంబర్ 2024 తేదీన డిజిటల్ లావాదేవీలు, పీఎం స్వానిధి రుణాలు, పెండింగ్ రుణాలు పంపిణీ, సామాజిక భద్రత గురించి అవగాహన మరియు వ్యాపారుల్లో ఫోన్ పే గూగుల్ పే పేటీఎం గురించి అగ్రికెటర్ నిఖిల్‌అవగాహన కల్పించి,వివరించారు. ఐసిడిఎస్ వారువారియొక్క పథకాలు గురించి తెలియపరిచారు. ఈ క్యాంపు కార్యక్రమంలో... మెప్మా సివోస్ ఏడియం శైలజ, సిహెచ్ శ్రీవల్లి పాల్గొన్నారు.

## లేసు తయారీదారుల కృషి ఫలితంగా జిఐ సర్టిఫికెట్

మొదటిపేజి తరువాయి

నేడు జిఐ సర్టిఫికెట్‌ను పొందగలిగామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి లేసు తయారీదారు లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, ఎగుమతిదారులు, వాటి సంస్థలు,నమోదిత యజమానులు, జిఐ అధీకృత వినియోగ దారులు,ఈపీసీల ప్రతినిధులు,పౌరసమాజసంస్థలు, పరిశోధనా సంస్థలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నేర గాడిగా జగన్‌కు అపఖ్యాతి

మొదటిపేజి తరువాయి

బోనం చిన్నబాబు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చేటి బాబు, జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కర్నేన గౌర్నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు జీవి, పాలకొల్లు, యలమంచిలి పోడూరు మండలాల టిడిపి అధ్యక్షులు కోడి విజయభాస్కర్, పెచ్చేత్తి ఉన్న పేచ్చెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, నాయకులు బోనం నాని, పొట్నూరి శ్రీనివాసరావు, పీతల శ్రీను, మాత రత్నం రాజు, ఇంటి శ్రీరాముడు, కాపీ శెట్టి అయ్యప్ప నాయుడు, నడపన జగపతి,. బందెల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించిన మంత్రి ప్రజల సమస్యలను మంత్రి రామానాయుడు పరిష్కరించారు.

## రూ.7 లక్షల విలువైన మోటారు సైకిళ్ళు, ఆటో దొంగతనం చేసిన ఇద్దరి అరెస్టు

మొదటిపేజి తరువాయి

దాచిపెట్టిన నాలుగు మోటార్ సైకిళ్లను,దొంగిలించిన ఆటోలో తరలించి అమ్ముకుందా మని ప్రయత్నించిన రెడ్డి శివ,మోగల్లు గ్రామము, ఈధా ప్రకాష్ గొల్లలకోడేరు గ్రామము అనే ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. సిబ్బంది సహాయముతో ఆటో ఆపి విచారించి వారి వద్ద నుండి వివిధకే సంబందించిన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## పక్కాగా కొత్త ఓటర్ల నమోదు

మొదటిపేజి తరువాయి

నెలరోజుల సమయంలో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిఎల్ఓ లతో ఇఆర్ఓలు సమావేశం నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో 18-20 సంవత్సరాల వయస్సు కలిగిన యువతను ముఖ్యంగా డిగ్రీ కళాశాల విద్యార్థులను నూతన ఓటర్లుగా చేర్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయపక్షాలప్రతినిధులను కూడా భాగ స్వామ్యం చేయాలన్నారు.జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడూతు జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారాఆయాఅంశాలను వివరించారు. జిల్లాలోఒకపార్లమెంట్ నియోజకవర్గం,7అసెంబ్లీ నియోజవర్గాలు, 28 మండలాలు ఉన్నాయని వాటిలో ద్వారకాతిరుమల మండలం గోపాలపురం నియోజక వర్గంలో ఉందని తెలిపారు. 7 మంది ఇఆర్ఓలు ఉన్నారన్నారు. సంబంధించి అక్టోబరు 29కి 16,38,436 మంది ఓటర్లుగా నమోదైవుందన్నారు. వారిలో 7,99,781 మంది పురుషులు, 8,38,531 మంది మహిళలు, 124 మంది ఇతరులు ఉన్నారన్నారు. సర్వీసు ఓటర్లు 683 మంది ఉన్నారన్నారు. జిల్లాలో 1744 పోలింగ్ స్టేషన్లుఉన్నాయని వాటన్నింటిని పరిశీలించడం జరిగిందన్నారు. జండర్ రేషియో పరిశీలిస్తే ప్రతి వెయ్యి పురుషుల ఓటర్లకు 1048 మంది మహిళలు ఉనారన్నారు. ఇపిరేషియో పరిశీలిస్తే 757గా ఉందన్నారు.జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఈనెల 9,10 మరియు 23,24 తేదీల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డిశంబరు 24 నాటికి క్లైయిమ్‌లు అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తిచేస్తామన్నారు. తది జాబితాను 2025 జనవరి 6వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తీసుకున్న ప్రత్యేక కార్యక్రమాలు ద్వార 18-19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన 43833 మందిని ఓటర్లుగా నమోదు చేశామన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, విఆర్ఓలు, ఏలూరుఆర్డిఓఎం.అచ్యుత అంబరీష్,జంగారెడ్డి గూడెం అర్డిఓ ఎం.వి.రమణ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం. ముక్కంటి,ఎపిఐఐసిజెడ్ఎం కె.బాబ్జి,డిఆర్డిఎ పిడిఆర్. విజయ రాజు, పలువురు ఎఇఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన గుండుగొలను వంతెన నిర్మాణం పూర్తి చేయండి







**– సాధన కమిటీ కన్వీనర్ సుమన్ బాబు డిమాండ్**

**భీమడోలు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా భీమడోలు మండలం గుండుగొలను ప్రధాన రహదారి వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని వంతెన సాధన కమిటీ కన్వీనర్ టి. సుమన్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం గుండుగొలను గ్రామంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వంతెన నిర్మాణం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా ఇంకా నత్తనడకన నిర్మాణం సాగుతోందన్నారు.కాంట్రాక్టర్లు, హైవే అధికారులు కాలువలో నీటి ప్రవాహం సమస్య, భారీ క్రేన్లు దొరకటం లేదనే వంకతో,సమన్వయ లోపంతో నిర్మాణం ఆలస్యం అవుతోందని ఆరోపించారు. వాస్తవానికి గోదావరి కాలువ కట్టినా లేదా కట్టకపోయినా ఇరిగేషన్ శాఖ ద్వారా తెచ్చిన భారీ తూరలు కాలువలో ఏర్పాటు చేసి దానిపైన రహదారిని వెంటనే నిర్మించి ఇప్పటికే రెడీ అయిన దిమ్మెలు పిల్లర్స్ మీద క్రేన్ల సహాయంతో వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఈ వంతెన వలన కేవలం గుండుగొలను గ్రామ ప్రజలే కాకుండా కొల్లేరు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,స్థానిక ప్రజల అవసరాలను,ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్టర్లు, హైవే అధికారులు,జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే వంతెన నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాలని సుమన్ బాబు కోరారు.

## నేడు వేలేరుపాడులో మండల స్థాయి భూసమస్యలపై పరిష్కార వేదిక

**– జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ**

**వేలేరుపాడు/జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి ఆదేశాల మేరకు వేలేరుపాడు మండలస్థాయిలో అన్ని రకాల భూ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించబడునని జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజినల్ అధికారి ఎం.వి.రమణ తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ యూనిట్-2, ఏలూరు వారితో కలిసి వేలేరుపాడు మండల తహశీల్దారు కార్యాలయం నందు మండలస్థాయిలో గల అన్ని రకముల భూ సమస్యలపై వినతి పత్రములు ఈనెల 26వ తేదీ మంగళవారం ఉదయం 10 గం.ల నుండి స్వీకరించబడునని తెలిపారు. కావున వేలేరుపాడు మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారంకై కార్యక్రమంకు హాజరయ్యి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డి.యస్.పి శ్రీవేదని మర్యాద పూర్వకంగా కలిసిన వైఎన్ కళాశాల సిబ్బంది



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఇటీవల డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి.శ్రీవేదని స్థానిక శ్రీ వై.యన్.కళా శాల ప్రిన్సిపల్ డా.చింతపల్లి కనకా రావు, వైస్ ప్రిన్సిపల్ బెజ వాడ వెంకట రత్నం, కళా శాల డీన్ డా.గంధం శ్రీ రామ కృష్ణ కలసి అభినం దనలు తెలియ చేసారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ప్రిన్సిపల్ డి.యస్.పిని కళాశాలలో జరగబోయే కార్యక్రమాలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిరోదం పై విద్యార్థిని విద్యా ర్థులకు అవగాహనా కార్యక్రమాలకు రిసోర్స్ పర్సన్‌గా ఆహ్వానించారు. వీలైనంతవరకు కార్యక్రమాలకు హాజరై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని డీఎస్పీ తెలిపారు.

## సమాజంలో స్త్రీ,పురుషులు సమానమే డాక్టర్ రాజ్యలక్ష్మి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** స్త్రీ హింసా వ్యతిరేక దినం సందర్భంగా రాయపేటలోని లెనిన్ హైస్కూల్‌లో కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యు రాలు,పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షు రాలు డా సిరిగినీడి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. సోమవారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగాఆమె మాట్లాడుతూ 1999 డిసెంబరు 17వ తేదీన ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసిన ప్రకారం స్త్రీల హక్కుల పరిరక్షణ , స్త్రీహింసా వ్యతి రేక దినోత్సవంగా నవంబరు 25న పాటించడం ప్రారంభ మయిందని తెలిపారు.ఆడమగ సమానమనే భావన బాల్య దశలోనే నాటు కోవాలని అప్పుడే మహిళల పై వేధింపులు తగ్గుతాయని రాజ్యలక్ష్మి అభిప్రా యపడ్డారు.ఈ కార్యక్ర మంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమామ హేశ్వరి,కార్యదర్శి బండి స్వర్ణలత, కోశా ధికారి రంగినీడి భరణి, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాక మల,సుంకర రాజకుమారి, గంటా వెంకట రమణ, సలాది మణికర్ణిక, ప్రధానోపాధ్యాయురాలు గీత తది తరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ హింస నిరోధంపై అవగాహన సదస్సు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం అంతర్జాతీయ మహిళా హింసా నిరోధక దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళల పట్ల వ్యవహరించాల్సిన తీరుని గురించి విద్యా ర్థులకు వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వి.కాంతి ప్రియ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు వివిధ రకాలుగా ఎదుర్కొంటున్నటువంటి హింసలను, వాటిని నిరోధించే విధానాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. అమ్మాయిలు సామాజిక మాధ్యమాల్లో తమ ఫోటోలను పోస్ట్ చేయడం ద్వారా అనవసర సమస్యలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాంబాబు,ఎస్ సుశీలత ప్రసంగించారు.కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు వి.వెంకట్రావు, ఎస్ పరమేశ,డాక్టర్ ఎం విజయ్ కుమార్,టి వెంకట దుర్గా ప్రసాద్,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 13,14,15 తేదీలలో జాతీయ నృత్యోత్సవాలు,నృత్య పోటీలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** నగరానికి చెందిన ప్రముఖ నృత్య సంస్థ అభినయ నృత్యభారతి 29వ జాతీయ నృత్యోత్సవాలు, నృత్య పోటీలు డిసెంబర్ 13,14,15 తేదీలలో వై.ఎం.హెచ్.ఏ హాల్ నందు నిర్వహిస్తున్నట్టు సంస్థ గౌరవ అధ్యక్షులు అంబికా కృష్ణ, అధ్యక్షులు మనోహర్ గోపాల్ లునాని, వ్యవస్థాపకులు కార్యదర్శి నాట్యాచార్య దువ్వి హేమసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. హేలాపురి లయన్స్ క్లబ్,సర్వీస్ ట్రస్ట్,హిందూ యువజన సంఘం,లయన్స్ జిల్లా 316జి,దీపక్ నెక్స్ జెన్ సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు, సుమారు 10 రాష్ట్రాలకు చెందిన యువ కళాకారులు నృత్యకౌముది అవార్డులు స్వీకరించనున్నారు, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 400 మంది చిన్నారులు కూచిపూడి, జానపద, బృంద నృత్య పోటీలలో పాల్గొని తమ ప్రతిభ కనపరిచి బహుమతులు పొందనున్నారు. నృత్య రంగంలో సేవలందించిన గురువులకు నృత్యతపస్వి, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న సేవామూర్తులకు సేవాతపస్వి అవార్డులతో సత్కరించనున్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులుగా లయన్ డా. యార్లగడ్డ జగన్మోహన్ రావు, అధ్యక్షులుగా లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు వ్యవహరిస్తున్నారు.

# ‘సూర్య’ కథనానికి స్పందించిన అధికారులు

**– ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వీధిలైట్లు ఏర్పాటు చేయండి**
**– రెండు రోజుల్లో ఏర్పాటు : ఎంపీడీవో వెంకటలక్ష్మి**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని “సూర్య దినపత్రికలో “ ప్రచురించిన కథనానికి వైద్యశాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారి కె వెంకటలక్ష్మి స్పందించారు. రెండు రోజుల్లో ఆసుపత్రి ప్రాంగణంలో గ్రామ పంచాయతీ ద్వారా వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడనన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కథనం ప్రచురించిన సూర్య దినపత్రికకు, స్పందించి సమస్య పరిష్కరించే అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కరాటే పోటీల్లో శృంగవృక్షం చిన్నారికి బంగారు పతకం




**పాలకోడేరు,మేజర్ న్యూస్,** పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో జరిగిన ఫస్ట్ ఏపి స్టేట్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన చిన్నారి గ్రంధి శ్రావ్య వైట్ బెల్ట్ కరాటేలో గోల్డ్ మెడల్ సాధించింది. ఆదివారం కీయో జపాన్ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో జరిగిన స్టేట్ ఓపెన్ చాంపియన్ షిప్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో చిన్నారి శ్రావ్య వైట్ బెల్ట్‌లో విజయం సాధించింది. నిర్వాహకులు చీఫ్ అర్గనైజర్లు ఆర్.వెంకట్,షేక్ అస్థానిలు శ్రావ్యకు గోల్డ్ మెడల్,సర్టిఫికెట్ బహూకరించి సత్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నాటి సమాజంలో అమ్మాయిలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని, తద్వారా ఆత్మ విశ్వాసంతో తమపై జరిగే దాడులను ఎదుర్కోవచ్చునని అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో అమ్మాయిలను ప్రోత్సహించాలని కోరారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

**– మూడు వారాలుగా హాజరు కాని అధికారులకు మెమోలు**
**– జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేటు ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాలు నుండి వచ్చిన ఫిర్యాదుదారులు నుండి అర్జీలను సోమవారం జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్, మండలస్థాయిలో జరుగుచున్న పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని పరిశీలించి, ఎంత మంది అధికారులు వచ్చారు, ఏఏ శాఖల అధికారులు రాలేదని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ, మూడు వారాలుగా హాజరు కాని అధికారులకు మెమోలు జారీ చెయ్యాలని ఆదేశించారు. వచ్చే సోమవారం కూడా ఇదే పరిస్థితి పునరావతం అయితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. గత నెల, ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయని, ఈ రోజు ఎన్ని పిర్యాదులు వచ్చాయని మండలాలు వారీగా జిల్లా జాయింటు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.ఎక్కువ సమస్యలు వస్తున్నట్లయితే ఆయాశాఖల అధికారులుపనితీరుకుఅద్దం పడుతుంద న్నారు. తప్పని పరిస్థితుల్లో సెలవు పెట్టి, అనుమతి పొందిన తర్వాత అధికారి వెళ్లాలని,ఆయనస్థానంలో తర్వాతఅధికారిహాజరయ్యి ఫిర్యాదు లు స్వీకరించాలన్నారు. వచ్చిన ఫిర్యాదులను శాశ్వత పరిష్కారం చూపితే ఆ సమస్య మరల ఫిర్యాదు చేసే అవకాశం ఉండదన్నారు. డివిజన్, మండలాలకు వచ్చిన ఫిర్యాదులు చక్కగా పరిష్కారం చేసినట్లయితే, జిల్లా కలెక్టరేటు కార్యాలయంకు ఫిర్యాదులు సంఖ్య తగ్గుతుందన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి ఈరోజు177 ఫిర్యాదులు అందాయని అన్నారు.

**– వీటిలో కొన్ని ఈవిధంగా ఉన్నాయి –**గణపవరం మండలం గణపవరం గ్రామనివాసి.వడ్లమూడి రామలక్ష్మమ్మ.నాకు పిల్లలు లేరు, నా భర్త కాలం చేసారు.నన్ను చూచుటలేదు, అనారోగ్యం వలన వైద్యచికిత్సలు కొరకు అప్పులు చేసాను. నా సోదరి కుమారులకు నేను వ్రాసి ఇచ్చిన 97 సెంట్లు భూమి రిజిస్ట్రేషను రద్దు చేసి నాకు భూమి స్వాధీన పరచాలని కోరారు. పెనుగొండ మండలం పెనుగొండ గ్రామ నివాసి. పుత్తినీడి పద్మ. మా ప్రాంత ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుచున్నాయి. విచారణ చేసి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి గ్రామ నివాసి. బలుసు సూర్యచంద్ర రావు. 2023 వ్యవసాయ భూమి కొనుగోలు చేసాము. ఎన్ని సార్లు తిరిగినా ఈ రోజు వరకు పట్టాదారు పాసు పుస్తకం రాలేదు. ఇప్పించాలని కోరారు.కాళ్ళ మండలం పెదమిరం గ్రామ నివాసి కోనా కర్నేలు పంట బోదెను పూడ్చివేశారు. వ్యవసాయానికి చాలా ఇబ్బందులు పడుచున్నాము. విచారణ చేసి పంట బోదెను తిరిగి పునరుద్దించాలని కోరారు. అత్తిలి మండలం కంచుమర్రు గ్రామ నివాసి దేవబరికిన శ్యామ్ బాబు. మా కుమార్తె టిసిలో బిసి– సి ఉన్నది కాని గ్రామ సచివాలయంలో యస్ సి గా నమోదు చేసారు. ఎన్ని సార్లు తిరిగినా ప్రయోజనం లేదు. సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, కెఆర్ సి డిప్యూటీ కలెక్టరు బి.శివనాయణ రెడ్డి, డియల్డివో వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, వివిధ శాఖలు జిల్లా అధికారులు, వయోవృద్ధులు సంక్షేమ అప్పిలేటు సభ్యులు మేళం దుర్గా ప్రసాదు,లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు కందిబోయిన జ్యోతి, రాపర్తి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : ఆర్డిఓ దాసిరాజు



నరసాపురం,మేజర్‌న్యూస్ : ప్రజలనుండి వచ్చే వివిధ సమస్యలకు సత్వర పరిష్కారం చూపే దిశగాఅధికారులు అడుగులు వేయాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు.సోమవారం స్థానికసబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యలపరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్లోని వివిధ గ్రామా లు, పట్టణాల నుండి వచ్చిన 25 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్న ఈకార్యక్రమం లో ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఆశతో సమస్యలు పరిష్కారం చేస్తామని మన దగ్గరకు వస్తారని,వీలైనంత తొందర గా సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. గ్రామ స్థాయిలో, పెద్దల సమక్షంలో పరిష్కారం కాకపోవటం వల్లనే మన దగ్గరకు వస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిష్కారం చూపాలన్నారు. ఒకసారి మన దగ్గరకు వచ్చిన సమస్య మరొక సారి రాకుండా జాగ్రత్తలు తీసుకొని పుష్కరించాలని అధికారులను ఆర్డీవో ఆదేశించారు.

# అక్రమ నర్సరీల పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** అక్రమంగా నిర్వహిస్తున్న నర్సరీలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి భుయ్యాన శ్రీను ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవిన్స్‌కి వచ్చిన ఆర్.డి.ఓకి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ కుక్కునూరుమండలంలోనిబోనగిరి, అల్లిగూడెం,ఇబ్రహీంపేట గణపవరం,బంజరగూడెం,రాయిగూడెం, వెంకటాపురం, వేలేరు తదితర గ్రామాల్లో సుమారుగా 500 వరకు జమయిలు మొక్కలు పెంచి, విక్రయించడం కోసం నర్సరీలు నిర్వహిస్తున్నారు. అట్టి నర్సరీలు నిర్వహిస్తున్న యాజమాన్యాలు ప్రాథమిక నియమాలు పాటించకుండ ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు నర్సరీలను, గిరిజన భూములను గిరిజనుల పేరు మీద గిరజనేతరలు నర్సరీలు నడుపుతున్నారని. ఇక్కడ ప్రాంతంకు చెందిన వారే కాకుండా తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారు కుడా ఇక్కడ అమాయక గిరిజనులను మోసం చేస్తూ నర్సరీలు నిర్వహిస్తున్నారని అన్నారు.

ఆ నర్సరీలకు రెవెన్యూ అధికారులు నుండి అనుమతులు లేకుండా విద్యుత్ అధికారులు మీటర్లు బిగించి విద్యుత్ ను అక్రమంగా వినియోగించుకుంటున్నారు.ఆటో కార్మికులకు మండల కేంద్రంలో పార్కింగ్ స్థలం కేటాయించి,పికపింగ్, డ్రాపింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని, నిర్వాసితులు సమస్యలు పరిష్కరించాలని, పునరావాస కేంద్రంలో నిర్వాసితులకి ఇచ్చిన ఇండ్లు ప్రస్తుతం మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని సీపీఎం డిమాండ్ చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు,మండల కమిటీసభ్యులు యర్నం సాయికిరణ్, శాఖ కార్యదర్శి ఎం.డి.ఫుల్లు తదితరులు పాల్గొన్నారు.

## మాలల కార్పోరేషన్ డైరెక్టర్ దాసరికి ఎమ్మెల్యే బడేటి అభినందనలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా వివిధదళితసంఘాల నాయకులు,5వ డివిజన్ నాయకులు,కార్యకర్తలు నగర నాయకులు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని కలసి శాలువాతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బడేటి మాట్లాడుతూ పార్టీ కోసం వివిధ హెూదాలలోఅనేక నియోజకవర్గాలలో పరిశీలికునిగా, ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కష్టపడిన దాసరి ఆంజనేయులు కి రాష్ట్ర స్థాయిలో,నియోజకవర్గంలో గుర్తింపు ఇచ్చి రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇచ్చి నందుకు సిఎం చంద్రబాబుకి,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలకి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెరుసు గంగరాజు,యేసు,లంకపల్లి మాణిక్యాలరావు,జాలా బాలాజీ,పూజారి నిరంజన్,పరసా రాంబాబు,కే.విఠల్,పి దాలి రాజు, ప్రసాద్,గంగాధర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ పోటీలలో అంబేద్కర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ



పెదపాడు,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఇంటర్ డిస్టిక్ జూడో ఛాంపియన్షిప్,అండర్–19 విభాగంలో డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, వట్లూరు విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. రెండు సిల్వర్ మెడల్స్,రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరి ఝాన్సీ రాణి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు టి.సునీల కుమారి, జి.భవాని, విద్యార్థులకు ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ ప్రభుత్వాన్ని కోరారు.మండలం రెడ్డి గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద కెవిపిఎస్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీలకి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు 50 సంవత్సరాల పైబడిన ఎస్సీ బీసీలకు పెన్షన్ నమోదు చేస్తామని రూ.4వేల పింఛన్ ఇస్తామని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం కూటమి ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు అయినా రేపు డిసెంబర్ ఒకటి నుంచి అయినా పింఛను నమోదు చేయాలని ఎస్సీ బీసీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, గంగుల గౌరయ్య, ఉమ్మడి ఏసు,వి.విజయ, రమేష్,జి.జానేష్ పాల్గొన్నారు.

# 'సూర్య' కథనానికి స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

– వారం రోజుల్లో నేషనల్ 'నరక' రహదారి నిర్మాణం పూర్తికి హామీ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లిలోని తల్లాడ – దేవరపల్లి జాతీయ రహదారి నరకానికి మార్గంగా మారిందని దుమ్ముతో శ్వాస కోస వ్యాధులతో ప్రాణంతకంగా తయారయిందని సోమవారం "సూర్య దినపత్రికలో" ప్రసరించిన నేషనల్ నరక రహదారికి మరమ్మతులు చేయండి కదనానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పందించి సోమవారం జాతీయ రహదారిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారికి గతంలో రెండు సార్లు మరమ్మతులు చేశారని భూమి విధానం లోపం వలన రోడ్డు మరమ్మతులకు గురవుతున్నట్లు అధికారులు గుర్తించారని వెల్లడించారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో జాతీయ రహదారిని విస్తరణ చేయనున్నట్లు దానిలో భాగంగా పూర్తి రహదారి చేపట్టాలని ఉద్దేశంతో అధికారుల నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవమేనని అన్నారు.

అయితే తాను జాతీయ రహదారి అధికారులతో చర్చించానని వారం రోజుల్లో పూర్తి మరమ్మతులు చేసి రహదారిని నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కథనం ప్రసరించిన సూర్య దినపత్రికకు కథనానికి స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ నాయకర్ ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో కోపనాతి ప్రభాకర రెడ్డి, నాగిడి భాస్కరరావుల సమక్షంలో మొగల్తూరు మండలం దారతిప్ప గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు సరిపల్లి సుబ్బరాజు సోమవారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పనితీరు నచ్చి పవన్ కళ్యాణ్, నాయకర్ నాయకత్వంలో పని చేయాలనే ఉద్దేశ్యంతో జనసేన పార్టీలో చేరానని సుబ్బరాజు తెలిపారు. జన సేన పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. సుబ్బరాజు నాయకత్వంలో బాలం వెంకటేశ్వర్లు, సరిపల్లి పృధ్వీ రాజు, కునపరాజు సత్యనారాయణ రాజు, కునపరజు సుబ్బరాజు, వత్సవాయి వర్మరాజు,తనుకుల నాగరాజు,అకన నరసింహమూర్తి,కవురు లచ్చన్న, జిత్తుగ సత్యనారాయణ, జక్కంసెట్టి సాంబమూర్తి,యడ్లపల్లి చిన్నా గ్రామానికి చెందిన సుమారు 250 మంది పైగా జనసేన పార్టీలో చేరారు. వారికి నాయకర్ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 15,22 వార్డులలో పర్యటించిన కమీషనర్



**నరసాపురం, మేజర్న్యూస్ :** పారిశుధ్య క్రమబద్ధీకరణలో భాగంగా 15,22 వార్డులలో వీధుల్లో చెత్త పరిశుభ్రత, డ్రైనేజీ సిస్టంను మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య సోమవారం పరిశీలించారు.

అనతరంత్రాగునీటి సమస్యలపై వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాఆరోగ్య రీత్యా పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ అంజయ్య పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 15వవార్డ్ కౌన్సిలర్ బొమ్మిడి సూర్యకుమారి,కృష్ణ మూర్తి, 22.వార్డు కౌన్సిలర్ భారతి సురేష్, సానిటరి మేస్త్రి కిషోర్,సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# పెదవేగి డిటిసిలో ఫ్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ క్వాలిఫెయింగ్ పరీక్షలు





**పెదవేగి,మేజర్న్యూస్ :** ఏలూరు రేంజ్ ఐజి జివి జి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉమ్మడి కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐలు ఫిట్ఫర్ ఎస్పై పదోన్నతుల కొరకు ఫ్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ క్వాలిఫెయింగ్ పరీక్షలను పెదవేగి డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించారు.సోమవారం,మంగళవారం వరకు క్వాలిపెయింగ్ పరీక్షలను ఎటువంటి చూసి రాతలు గాని మాస్ కాపీయింగ్ గాని అవకాశాలు లేకుండా పారదర్శకంగా నిష్పక్షపాతముగా అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు.ఈ పరీక్షలను ఉదయం,మధ్యాహ్నం డిటిసి పెదవేగిలో నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఏలూరు రేంజి ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ అధికారులు ఉత్తర్వులు ప్రకారం పరీక్షలను నిర్వహించినట్లు ముందుగా అభ్యర్థులకు జంబ్లింగ్ పద్ధతి ద్వారా వారికి పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసి వారికి ఎటువంటి అవాంతరాలు కలగకుండా పటిష్టమైనటు వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిబ్బంది వారి ఉద్యోగ నిర్వహణలో చేసినటు వంటి విషయాలపై పరీక్షలను నిర్వహించినట్లు ఈ పరీక్షలలో ఏలూరు రేంజ్ నుంచి 115 మంది అభ్యర్థులు (హెడ్ కానిస్టేబుల్,ఏఎస్ఐ) పురుషులు, మహిళ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉమ్మడి కృష్ణా జిల్లాల అభ్యర్థులు పాల్గొన్నారు పెదవేగి డిటిసిలో నిర్వహిస్తున్నట్లుగా ఐజి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ సి.వి.ఏ రామకృష్ణ ,జిల్లా అదనపు ఎస్పీ సూర్య చంద్ర రావు,పెదవేగి డిటిసి డిఎస్పి సిహెచ్.వి ప్రసాద్ రావు, తూర్పుగోదావరి జిల్లా ఆర్మడ్ రిజర్వు అదనపు ఎస్పీ చెంచు రెడ్డి,ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎన్.ఎస్.ఎస్ శేఖర్, ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న డిఎస్పీలు 8 సీఐలు 10,అర్.ఐ 5,మహిళా ఆర్ఎస్ఐలు 5 గురు ఈ పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి వర్మకు బిజెపి రాష్ట్ర నేత గారపాటి చౌదరి పరామర్శ





**భీమవరం,మేజర్ న్యూస్:** కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పరామర్శించారు. శ్రీనివాస వర్మను ఆయన కుటుంబ సభ్యులను గారపాటి సీతారామాంజనేయ చౌదరి సోమవారం పరామర్శించారు. భీమవరంలోని మంత్రి నివాసంలో తొలుత దివంగత సూర్యనారాయణ రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పరామర్శించిన వారిలో ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్,బిజెపి దెందులూరు ఇంచార్జ్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జెండర్ హింసకు వ్యతిరేకంగా ప్రచారం : ఏపీఎం రాజశేఖర్




**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య వెలుగు కార్యాలయంలో ఏపిఎం దయాల రాజశేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ లింగ అసమానత్వ సమస్యలు ఎదుర్కోవడం కొరకు నిర్మాణాత్మకమైన వ్యూహాలను అమలు చేయడం కొరకు, స్వయం సహాయక సంఘాలు,ఇతర ప్రభుత్వ విభాగాలు,వివిధ పౌర సమాజ సంస్థలు అనుసంధానంతో 25 నవంబర్ నుండి 23 డిసెంబర్ వరకు నెల రోజులు పాటు అన్ని రాష్ట్రాల్లోనూ లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం నిర్వహించాలని సూచించారని,దీనిలో భాగంగా నాలుగు వారాలలోనూ, నాలుగు ప్రాధాన్యత అంశాలు గురించి స్వయం సహాయక సంఘాల కు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. 25వ తేదీ నుండి డిశంబర్ 1వరకు మొదటి వారంలో జెండర్ ఆధారిత హింస అంశం పైన, రెండో వారం లో డిశంబర్ 2వ తేదీ నుండి 8 వరకు ఆడపిల్లలకు విద్య అనే అంశం పైన, మూడవవారంలో బాల్యవివాహాలు అనే అంశం పైన, నాలుగో వారంలో గృహహింస అనే అంశం పైన మండల సమైక్యాలోనూ,గ్రామ సమైక్యల లోనూ,స్వయం సహాయక సంఘాల్లోనూ ఎజెండా అంశములు పెట్టి,మహిళలు వారి సమస్యలు గురించి విస్తృతంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధు లు,స్వయం సహాయక సంఘ సభ్యులు, వివో ఏలు, సీసీలు దివ్య,లక్ష్మి,హుసేన్ బీ, అకౌంటెంట్ రజిత,కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాపు వన సమారాధన కోసం విస్తృత ప్రచారం



**నర్సాపురం,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో డిసెంబర్ ఒకటవ తేదీన జరిగే నియోజకవర్గస్థాయి కాపు వన సమారాధనకు కుటుంబ సమేతంగా హాజరుకావాలని మొగల్తూరు మండలంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని కాళీపట్నం, కొత్తోట, ముత్యాలపల్లి, శేరేపాలెం,కేపీ పాలెం,తదితర గ్రామాల్లో నియోజకవర్గ కాపు సంఘంకోటిపల్లి సురేష్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి నాని, పులపర్తి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం






**– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ**

**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ఆవేదన వ్యక్తం చేసారు. సిపిఐ మండల సమితిఆధ్వర్యంలో జనరల్ బాడీసమావేశం భేతి కిషోర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పోడు భూములకు పట్టాలివాలని డిమాండ్ చేశారు.గిరిజన చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలనీ అన్నారు. ఐటీడీఏకి రెగ్యులర్ పిఓని నియమించాలని కోరారు.ఈ సందర్భంగా డివిజన్‌కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీన జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని భవిష్యత్ పోరాటాలకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చొడెం దుర్గ,ఉయికే చంద్రం,బాడిస రాము, పిట్టా ప్రసాద్,కురసం సూర్యచంద్రరావు, మడకం గంగరాజు, ధ్రువ దుర్గా దుర్గారావు చూడం గణేష్ తామ నాగమణి మధు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలు నేరుగా సమస్యలు చెప్పవచ్చు : ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజావినతులు స్వీకరించడంతో పాటూ, ఆయా సమస్యలకు సత్వర పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఒక పక్క ప్రజా వినతుల స్వీకరణ, మరోపక్క సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం, ఆయా సమస్యలకు సత్వర పరిష్కార చర్యలు చూపడం ఇది ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో కొనసాగుతోన్న ప్రజా సమస్యల పరిష్కార యజ్ఞం. ఇదేక్రమంలో సోమవారం కూడా పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కర్నీ ఆప్యాయంగా పలకరించి నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు నేరుగా తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చునని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, బెల్లపుకొండ కిషోర్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు వందనాల శ్రీను, జాలా బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్‌ను కలిసిన గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ అధ్యక్షుడు మధు



ఏలూరు,మేజర్ న్యూస్: గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సొంగ మధు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా స్థాపించిన నాటి నుండి తన సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా సోమవారం కైకలూరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్)ని జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తన సొసైటీ ద్వారా చేస్తున్న సేవ కార్యక్రమాలను సంఘ సభ్యులతో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తోటి వారికి సహాయపడటం చేయూతను అందించడం అభినందనీయమని అన్నారు. పేదలకు, వృద్ధులకు, వితంతువులకు,నిరాశ్రయులకు చేయూతన ఒదించే వారికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యర్రా జయదాస్, అడ్వైజర్ ఉమ్మడి పునీత్ కుమార్, కొవ్వాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం ఉపేక్షించేది లేదు

**– తూకాల్లో మోసం తేడా జరిగితే చర్యలు**
**: జెసి హెచ్చరిక**



**వీరవాసరం,మేజర్‌న్యూస్:** సోమవారం వీరవాసరం గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. తేమ శాతం తెలిపే టెక్నికల్ మిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ఎంత ధాన్యాన్ని సేకరించారు సంబంధించిన రైతులకు 48 గంటల్లో డబ్బులు జమ అవుతున్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని మత్స్యపురి గ్రామములో ఆరబెట్టిన ధాన్యాన్ని రైతులు పట్టుబడులు జరిగే చోట క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ తూకాల్లో మోసం, తేడా జరుగుతుందని ఫిర్యాదులు రావడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించుటకు రావడం జరిగిందన్నారు. రైతులు ఎవరు దళారులను ఆశ్రయించవద్దని అన్నారు. దళారులు ఎవరైనా రైతులు మోసగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంచికి 40.6 కేజీలు మాత్రమే తూకం వేయాలని అంతకుమించి తూకం పెట్టినట్లు తెలిస్తే చర్యలు తప్పవు అన్నారు. ౼ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరతో 48 గంటల్లో మీ బ్యాంక్ అకౌంట్‌లో మీ సొమ్ము జమ అవుతుందని రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, తహసిల్దార్ ఏవి రామాంజనేయులు, లేబర్ ఆఫీసర్ కె.వి.ఆర్ శర్మ , సి.ఎస్ ఆర్.ఐ సురేష్ తదితరులు ఉన్నారు.

## కార్తీక సోమవారం సందర్బంగా కిక్కిరిసిన శివాలయాలు

**– ఆలయాల్లో విశేష అభిషేకాలు,పూజలు**





**భీమడోలు,మేజర్ న్యూస్:** కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా భీమడోలు మండలంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసాయి. భీమడోలు శ్రీపార్వతి సమేత భీమేశ్వరాలయం, పొలసానిపల్లి శ్రీరామలింగేశ్వరాలయం, గుండుగొలను భ్రమరాంభ మల్లేశ్వరస్వామి, అంబరుపేట ఉమారామ లింగేశ్వరస్వామి, పూళ్ల సకలేశ్వరస్వామి ఆలయాల వద్ద భక్తులు విశేష అభిషేకాలు, పూజలు చేశారు. దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భీమడోలు భీమేశ్వరాలయంలో శివ మాలాదారులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## పోలీసుల ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 వినతులు




**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి ఇచ్చిన పిర్యాదు లలో ఎక్కువగా భూ తగాదాలు, ఆస్తి సంబంధమైనటువంటి విషయాలు మరియు కుటుంబ సంబంధమైన విషయాలపై డిఎస్పీకి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సుమారు 32 ఫిర్యాదులు పై సత్వరమే చట్ట ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో డిఎస్పీ ఫోన్‌లో మాట్లాడారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఫిర్యాదిదారులకు భోజన సదుపాయాలను శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయించి ప్రజలకు భోజన సదుపాయం కల్పించారు. జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే చర్యలు : ఆర్డీవో దాసిరాజు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఇవ్వకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆర్డీవో దాసిరాజు అన్నారు. సోమవారం నర్సాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నో కష్టాలలో ఉన్న రైతుని ఆదుకునేందుకు ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించిందని, రైతుకు నచ్చిన మిల్లులో ధాన్యం అమ్ముకునేలా ఏర్పాట్లు కూడా చేశామన్నారు. కళ్ళల్లో నుంచి మిల్లుకు ధాన్యం చేరవేసేందుకు అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందన్నారు. గోని సంచులు ఇబ్బందులు రాకుండా అవసరమైన సంచులు రైతుకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసామన్నారు.

రైతును ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయవచ్చునని, ఆధార్ లింకు కలిగిన బ్యాంకు ఖాతాలో48 గంటల్లో ధాన్యం సొమ్ము జమ అవుతుందని ఆర్డీవో తెలిపారు.దళారులనునమ్మి మోసపోకుండా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను రైతులు ఉపయోగించుకోవాలన్నారు.

# భారతదేశం నా మాతృభూమి ప్రతిజ్ఞలో విషయాలు ఆకలింపు చేసుకోవాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** 1962లో పైడిమర్రి వెంకట సుబ్బారావు రచించిన ప్రతిజ్ఞ నేర్చుకుంటున్నారని ఏ విఆర్ విజ్ఞాన కేంద్రం,హేలాపురి బాలోత్సవం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అన్నారు. కస్తూరిబా గరల్ హైస్కూల్ నందు విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతిజ్ఞ అమలులోకి వచ్చి 61వ సంవత్సరం రోజు సందర్భంగా జరిపిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

భారతదేశం నా మాతృభూమి అంటూ సాగే ప్రతిజ్ఞలో గొప్ప విషయాలను అందరూ ఆకలింపు చేసుకోవాలని అన్నారు. మహిళలపై హింసా వ్యతిరేక దినోత్సవం స్కూలు విద్యార్థినులు ప్రదర్శించిన లఘు నాటిక అందర్నీ ఆకర్షించి ఆలోచిం పజేసింది. హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు జి సునీత మాట్లాడుతూ అమ్మాయిలు తమపై ఎటువంటి వేధింపులు అకృత్యాలు జరగకుండా జీవించాలని లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని అన్నారు. హేలాపురి బాలోత్సవం ఐదవ పిల్లల దరఖాస్తు బ్రోచర్లను పోస్టర్ను గుడిపాటి నరసింహారావు అందజేశారు. పిల్లలు సంబరాలు వట్లూరులోని సిద్ధార్థ వెస్ట్‌స్కూల్‌నందు నిర్వహించడానికి కమిటీ నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో టీచర్లు బి గంగా లక్ష్మి,ఈ లలిత కుమారి, పి.పద్మకుమారి, ఈ పద్మ సుశీల, ఈరమాదేవి, కే రంగవీని ఎల్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలి

**– వైసిపి రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ రఘురామ్ నాయుడు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ రఘురామ్ నాయుడుని పుల్లయ్యగూడెం,పడాల శివకృష్ణ యూత్ సభ్యులు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాపూర్వకంగా కలిశారు. రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలు, పార్టీలో నెలకొన్న పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడవలసిన పనిలేదన్నారు. ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఎటువంటి సమస్య వచ్చినా వారి కోసం నిలబడి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలని, వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యే విధంగా కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మార్లపూడి సుబ్బారావు, వైసీపీ నాయకులు మాకరాజు సతీష్ పాల్గొన్నారు.

# బెల్టు షాపు నిర్వాహకుడి అరెస్టు :12 మద్యం సీసాలు స్వాధీనం



**భీమవరం,మేజర్ న్యూస్:** మధ్య నిషేధ,ఆబ్కారీ అధికారి ఆర్.ఎస్.కుమరేశ్వరణ్ ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరెండెంట్ ఆర్.వి.ప్రసాద్ రెడ్డిఆధ్వర్యంలో భీమవరం ఇఎస్‌టిఎఫ్ వారు పోడూరు మండలం గుమ్ములూరు గ్రామంలో జరిపిన దాడులలో జుత్తుగ పుష్కరరావు అనే గొలుసు దుకాణం నిర్వాహకుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిపై పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈదాడులలో ఎస్ఐ ఎల్.రమాదేవి, సిబ్బందీ శ్రీనివాసరావు,సురేష్‌రాజు, వై.సీ. శ్రీనివాసరావు, శ్రీకాంత్, సందీప్, గణేష్ పాల్గొన్నారు.

# ప్రసిద్ధ భీమడోలు అయ్యప్ప ఆలయంలో మాలాధారుల ఇరుముడులు





భీమడోలు,మేజర్‌న్యూస్: ప్రసిద్ధ శ్రీఅయ్యప్ప ఆలయంలో మాలాదారుల ఇరుముడుల కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమవారం అయ్యప్పస్వామి ఆలయ పీఠంలోని మండల దీక్ష ముగించుకున్న 108 మంది అయ్యప్ప మాలాదారులు విశేషపూజలు అనంతరం ఇరుముడి కట్టుకుని స్వామి దర్శనానికి శబరిమలై ప్రయాణమయ్యారు. ఆలయ అర్చకులు గణపతిపూజ, ఇరుముడి పూజ అనంతరం ఇరుముడి ధారణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 18వ పడి వేసుకున్న బొమ్ము శ్రీను,ఆకుల నాగబాబు, ఈతకోట సత్తిబాబు స్వాములను,ఆలయ గురుస్వామి అల్లూరి రాఘవేంద్రరావును నిర్వాహకులు సత్కరించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఛైర్మన్ దత్తాడ శ్రీనివాసరాజు మాట్లాడుతూ భీమడోలు ప్రసిద్ధ అయ్యప్పస్వామి ఆలయంలో ఈసంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు అయ్యప్ప మాలధారణ చెయ్యడం జరిగిందన్నారు.

ఆలయంలో నిత్యం అయ్యప్ప మాలదారులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ గురుస్వామి అల్లూరి రాఘవేంద్ర రావు, ఆలయ ఛైర్మన్ దత్తాడ శ్రీనివాసరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 27న సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష

**ఏలూరు,మేజర్ న్యూస్:** సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు యు.పి.ఎస్.సి.నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రాథమిక,తుది పరీక్షలకొరకు బి.సి.స్టడీ సర్కిల్,గొల్లపూడి, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లాలో ఉచిత శిక్షణ కొరకు ఏలూరు నందు 12మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా బి.సి.సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి తెలిపారు. వారికి ఈ నెల 27 తేదీన ఉదయం 11 గం.ల నుండి మ.1.గం.ల వరకు రాజమహేంద్రవరం బి.సి.స్టడీ సర్కిల్ నందు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించ బడుతుందన్నారు. కనుకపై అభ్యర్థులు పరీక్ష సమయంకు ఒక గంట ముందు అనగా 10 గం.లకు రాజ మహేంద్రవరం బి.సి.స్టడీ సర్కిల్‌కు వెళ్ళి రిపోర్ట్ చేయాలన్నారు. ఇతర వివరములకు ఫోన్: 7569184335 ద్వారా సంప్రదించ్ గలరన్నారు.

# ఆఖరి సోమవారం పోటెత్తిన భక్తులు





**పాలకొల్లు, మేజన్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఆఖరి కార్తీక సోమవారం కావడంతో భక్తులు వేకువ జాము నుండి దర్శనం కోసం పోటెత్తారు, పంచారామా యాత్రికుల సందర్శనార్థం ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, సోషల్ వర్కర్స్ భక్తులకు దర్శించుకునేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు, దీపారాధన చేసి అభిషేకలు నిర్వహించారు స్వామికి, అనేకమంది భక్తులు తీర్థప్రసాదలను అందజేశారు, రేపాక వారి సత్రం నందు దూర ప్రాంతాలనుంచి వచ్చే భక్తులకుఅన్నదానం ఏర్పాటు చేశారు.

# శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో అన్న సమారాదన



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని లక్ష్మణేశ్వరంలో గల శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి దేవస్థానంలో అభిషేకములు అన్నదానం నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా ప్రతి సోమవారం ఈ ఆలయంలో అన్న సమారాధన వివిధ గ్రామాల ప్రజలు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారంతెలగం శెట్టి వారి మెరక ప్రజల ధన సహాయంతో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అభిషేకములు,అన్న సమారాధనలోపాల్గొన్నారు. కార్యనిర్వాహణాధికారి సిహెచ్ సురేష్ నాయుడు,సిబ్బంది ఎం రమేష్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న దేవాదాయ అధికారి



**పాలకొల్లు మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాల్లో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారిని రీజనల్ జాయింట్ కమిషనర్ దేవాదాయ శాఖ కె.సుబ్బారావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ఉన్నారు, కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్ స్వాగతం పలికి ప్రత్యేక అభిషేకాలు చేయించారు,

# గౌడ సంఘీయులు ఐకమత్యంగా ఉండాలి : మాజీ మంత్రి పితాని





**మండవల్లి,మేజర్‌న్యూస్:** గౌడ సంఘీయులంతా ఐకమత్యంగా ఉండాలని,గౌడ సంఘం సంఘటితంగా వుంటూ సంఘాన్ని బలోపేతం చేసుకుంటే ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతామని మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని భైరవపట్నం గ్రామం శోభనాద్రి పుర అగ్రహారం నందు శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన 20వ కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘ కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్యలు సభా అధ్యక్షత వహించగా మాజీ మంత్రులు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జోగి రమేష్,పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, మచిలీపట్నం ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, రాష్ట్ర గౌడ సంఘ నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య)లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రథమంగా వన సమారాధన కమిటీ చైర్మన్ పడమట గణేష్ బాబు దంపతులు ఉదయం ఉసిరి చెట్టుకి, శివలింగానికి ప్రత్యేక పూజలు చేసారు. యువత బైక్ ర్యాలీతో డిజె స్టెప్పులతో ఊరేగింపుగా జై గౌడ జై జై గౌడ అంటూ నినాదాలు చేశారు. అనంతరం 5వేల మందికి వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో 25 వేల ఓట్ల జనాభా కలిగి ఉన్న గౌడ కులస్తులు ఎమ్మెల్యే అవ్వడం లేదన్నారు. పెడన లాంటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.సర్దార్ పాపన్న, గౌతు లచ్చన్నను యువత ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించి దేశం గర్వించే స్థాయికి కులస్తులు ఎదగాలని సూచన చేశారు. అనంతరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ధాత మోదుగుమూడి మదన్ మోహన్ కుమార్తె ఉష శ్రీ,మణికంఠ పేర్ల మీద నగదు బహుమతి అందజేసి సత్కరించారు. సభాధ్యక్షులు పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్యలు మాట్లాడుతూ వన సమారాధనలో పాల్గొని జయప్రదం చేసిన కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, పరసా ఏడుకొండలు, వీర్రాజు, జాతీయ గౌడసంఘ అధ్యక్షులు వట్టికూటిరామారావు,కైకలూరు నియోజక వర్గం గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లా శ్యామల రాజ్ గౌడ్, కట్టా వీర రాఘవులు, పామర్తి రాంబాబు, నితిన్ సామ్రాట్,దాసరి శ్రీనివాస్,మారగాని గణపతి, మోదుగుమూడి లక్ష్మయ్య,బొర్రా సత్యనారాయణ,వీరమల్లు మల్లేశ్వరరావు, కట్టానాని, సింహాద్రి హరీష్, బోలేం వెంకటేశ్వరరావు,నారగాని లింగేశ్వరరావు ,కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల అధ్యక్షులు కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# గన్ మెన్ సోమేశ్‌ను అభినందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**చింతలపూడి,మేజర్ న్యూస్:** జిల్లాలో పోలీస్‌లకు నిర్వహించిన2024– 2025 పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ఐజి అశోక్ కుమార్ , జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ చే ఏడు బహుమతులు ఎమ్మెల్యే రోషన్ కుమార్ గన్ మెన్ సోమేశ తీసుకున్నారు.ఈ సందర్భంగా లాంగ్ జంప్, క్రికెట్, రన్నింగ్‌లలో గోల్డ్ కాంస్య పతకాలు గెలుచుకోవడం జరిగింది. గన్‌మెన్ సోమేశ్‌ను ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే సోమేశ్‌కు సూచించారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం సహించేదిలేదు జిల్లా కలెక్టర్





**– పిజిఆర్ఎస్‌లో 217 వినతులు స్వీకరణ**

**ఏలూరు,నవంబరు,25:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు సంబంధించి అర్జీలు జిల్లా అధికారులు తమ లాగిన్‌ను ఓపెన్ చేసి ఏరోజు కారోజు పరిశీలించి వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, మున్సిపల్ కమీషనరు ఎ. భాను ప్రతాప్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 217 అర్జీలు వచ్చునట్లు తెలిపారు. లాగిన్ ఓపెన్ చేసి చూడటానికి అవసరమైన పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అవగాహన కలిగివుండాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా అధికారులను ఆదేశించారు.

– అందిన అర్జీలలో కొన్ని –భీమడోలు మండలం గుండుగొలనుకు చెందిన చింతల రవికుమార్ ప్రమాద వశాత్తు తన కాలుపోయినందున ఎటువంటి పనులు చేయలేని స్థితిలో ఉన్నానని, అర్థికంగా తమ కుటుంబం ఇబ్బందులు పడుతుందని, తాను విద్యావంతుడునని కావున తనకు ఏదైనా ఉపాధికల్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీని అందజేశారు. విజయవాడ అర్బన్ పటమట కు చెందిన ఎం.సంధీప్ నూజివీడులో తమకు ఉన్న వ్యవసాయ భూమికి పాస్ పుస్తకం ఇప్పించమని అర్జీ అందజేశారు. వంగూరుకు చెందిన ధర్మరాజు తమ పొలానికి ఆనుకొని టేకుచెట్లు వేశారని దానివల్ల తన పంట పొలం దెబ్బతింటున్నదని వీటిని తొలగించి తన పంటపొలాన్ని రక్షించమని కోరుతూ అర్జీ అందజేశారు. ముదినేపల్లి మండలం పేరూరు గ్రామానికి రాజేష్ చెందిన తమ భూమికి ఆన్ లైన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ క్వార్టర్లీ మార్కుల ఆధారంగా ఉత్తీర్ణశాతం మెరుగుపడేలా చర్యలు

**– అపార్ నమోదు యుద్ధప్రాతిపదికన పూర్తి చెయ్యాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఇంటర్ క్వార్టర్లీ మార్కుల ఆధారంగా ఉత్తీర్ణశాతం మెరుగుపడేలా కళాశాలల ప్రిన్సిపల్స్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె. వెట్రి సెల్వి సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 19 జూనియర్ కళాశాలల 30 హై స్కూల్స్‌కు సంబంధించి విద్యాశాఖాధికారులు,ఆర్డీవోలు మండల విద్యాశాఖ అధికారులతో అపార్ నమోదు ప్రక్రియ,ఇంటర్,ఏ 1, ఏ 2 క్వార్టర్లీ పరీక్షల ఫలితాలు,స్టూడెంట్ అడ్మిట్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, అపార్ నమోదు ప్రక్రియను మండలాల వారీగా సమీక్షించారు. మండలాల్లో అపార్ నమోదు ప్రక్రియ ఆరా తీశారు. జిల్లాలో ఆధార్ నమోదు కేంద్రాలు 45 ఉన్నాయని, ఇంకా ఎక్కడైనా అవసరమైతే అపార్ కోసం ఆధార్ కేంద్రాలు ప్రారంభించాల న్నారు. పుట్టిన తేదీలో తప్పులు దొర్లితే ఆర్డీవోలు వాటిని సరిచేసే చర్యలు తీసుకోవాలన్నారు.ఇంటర్,ఏ 1, ఏ 2 క్వార్టర్లీ పరీక్షల ఫలితాలు పై సమీక్షిస్తూ వాటి ఫలితాలను బట్టి పబ్లిక్ పరీక్షల్లో ఎక్కువ ఉత్తీర్ణ శాతం సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో ఆర్డీవోలు యం.అచ్యుత అంబారిష్ ,ఎంవి రమణ,ఇన్చార్జి సీఈవో విజయ రాజు,డివిఇవో బి.ప్రభా కరరావు,ఆర్ఐ కె. చంద్రశేఖరబాబు, విద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ షరీఫ్, యంఇవోలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా అవగాహన

**– జిల్లా జాయింటు కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్ న్యూస్:** సోమవారం స్థానిక కలెక్టరేటు పిజిఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళలపై హింసా వ్యతిరేక దినోత్సవం వాల్ పోస్టర్లను జిల్లా జాయింటు కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి డిసెంబరు 10వ తేదీ వరకు జరిగే మహిళలను స్వేచ్ఛగా బ్రతకనిద్దాం, మహిళలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం అనే అంశంపై జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు పాఠశాలలు, కళాశాలలలో విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల, పట్టణ వారీగా కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని, ముందుగా సమాచారం తెలియ చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచాలన్నారు. బాలికలు, మహిళలకు పూర్తి అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళలు, బాలికలు అత్యవసర, ఆపద, అనుమానం ఉన్నను 1098,112, 181 టోల్ ఫ్రీ నెంబర్లు ఫోన్ చేసి తెలియ జేసినట్లయితే వెనువెంటనే పరిష్కరించుటకు అవకాశం కలుగుతు ందని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెం కటేశ్వర్లు, కెఆర్ సి డిప్యూటీ కలెక్టరు బి.శివనాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, డియల్డివో వై.దోసిరెడ్డి, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి బి.అరుణశ్రీ, డియస్ వో యన్.సరోజ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి,వివిధ శాఖలు జిల్లా అధికా రులు, ఐసిడియస్ నోడల్ అధికారి పి.విజయ లక్ష్మి, ఓయస్ఇ ధన లక్ష్మి, లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు కందిబోయిన జ్యోతి, రాపర్తి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.